## మూర్ఛ వ్యాధితో మృతి



మూర్ఛవ్యాధితో మృతి చెందిన బాల్య

రామాయంపేట, జూన్23: మూర్ఛవ్యాధితో వ్యక్తి మృతి చెందిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మాపూర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా దత్తాయపల్లి పెద్ద తండాకు చెందిన రాట్లవత్ బాల్య(60) 7 రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ లభించలేదు. ఆ వ్యక్తి రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామ శివారులో మూర్ఛ వ్యాధితో మృతి చెందాడు. విషయం తెలియడంతో ఎస్సై బాలరాజు లక్ష్మాపూర్ వెళ్లి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి వద్ద ఉన్న ఆధారాల ప్రకారం ఆయన బంధువులకు తెలిపారు. మృతుడి కుమారుడు మృతదేహాన్ని చూసి తన తండ్రేనని గుర్తించాడు. కొంతకాలంగా అదృశ్యమై ఇంటికి చేరుకునేవాడని, మూర్ఛ వ్యాధి ఉన్నదని బాధితుడు తెలిపాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



గంగయ్య(ఫైల్)

పాపన్నపేట, జూన్ 23: పురుగు మందు తాగి చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన ఘటన మల్లంపేటలో జరిగింది. ఏఎస్ఐ తుక్కయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 15న మద్యం తాగి ఇంటికొచ్చాడు. దీంతో అతడి భార్య మందలించింది. మనస్తాపం చెందిన అతడు అదేరోజు మద్యంలో పురుగు మందు కలుపుకొని తాగాడు. ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. దీంతో అతడిని మెదక్‌లోని ప్రైవేట్ దవాఖానకు, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD**

**ABR NO. 43 OF 2025**

**Between:**
Jashu Chit Fund Pvt.Ltd Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari .... Disputant

And

Khaja Jaberullah and others ... Opponents

To

**Opp.No.1:** Khaja Jaberullah S/o. Qutubullah, aged about 54 years, Occ: AEO, R/o. H.No. 1-11-90/1, Rahimabad Narsukheda, Medak.

**Opp. No.2.** Md. Saddam Hussain Ali S/o. Maqsood Ali, aged about 36 years, Occ: Junior Asst, R/o. H.No.1-12-27/A/B, Housing Board, Medak.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 02.07.2025 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

**// By order of the Deputy Registrar of Chits/ Arbitrator//**

**Sd/- Deputy Registrar of Chits/ Arbitrator, Kavitha Complex, Nizamabad.**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD**

**ABR NO. 42 OF 2025**

**Between:**
Jashu Chit Fund Pvt.Ltd Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari .... Disputant

And

Khaja Jaberullah and others ... Opponents

To

**Opp.No.2:** K.Ashok Reddy S/o. Sanga Reddy, aged about 36 years, Occ:AEO, R/o. H.No.1-12/c, Vill: Minpur, Mdl: Papannapet, Dist. Medak.

**Opp. No.3.** N.Prakash S/o. Shankar, aged about 35 years, Occ: AEO, Gr-II, R/o. H.No.1-20, Tadkal, Mdl: Kangti, Dist. Medak.

**Opp. No.4.** Md.Saddam Hussain Ali S/o. Maqsood Ali, aged about 36 years, Occ: Junior Asst. R/o. H.No.1-12-27/A/B, Housing Board, Medak.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 02.07.2025 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

**// By order of the Deputy Registrar of Chits/ Arbitrator//**

**Sd/- Deputy Registrar of Chits/ Arbitrator, Kavitha Complex, Nizamabad.**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD**

**ABR NO. 44 OF 2025**

**Between:**
Jashu Chit Fund Pvt.Ltd Kamareddy represented by its Branch Manager Mr.D.Krishna Hari .... Disputant

And

K.Ashok Reddy and others ... Opponents

To

**Opp.No.1:** K.Ashok Reddy S/o. Sanga Reddy, aged about 36 years, Occ: AEO, R/o. H.No. 1-12/c, Vill: Minpur, Mdl: Papannapet, Dist. Medak

**Opp. No.2.** A.Narender Goud S/o. Bucha Goud, Aged about 47 years, Occ: AEO, R/o. H.No.2-66, Narsingi, Mdl: Chegunta, Dist. Medak.

**Opp. No.3** Khaja Jaberullah S/o. Qutubullah, aged about 54 years, Occ:AEO, R/o. H.No. 1-11-90/1, Rahimabad Narsukheda, Medak.

**Opp. No4.** K.Praveen S/o. Galaiah, aged about 27 years, Occ:AEO, Gr-III, R/o. H.No.2-25, Vill: Rayalapur, Mdl: Ramayampet, Dist. Medak.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 02.07.2025 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

**// By order of the Deputy Registrar of Chits/ Arbitrator//**

**Sd/- Deputy Registrar of Chits/ Arbitrator, Kavitha Complex, Nizamabad.**

# దవాఖానలో శుభ్రత పాటించాలి



నర్సాపూర్: వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- ఆపరేషన్‌లో జనరేటర్ ఏర్పాటుకు ఆదేశం
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, జూన్23: దవాఖాన పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో సమావేశం ఏర్పాటు చేశారు. పరిసరాలను పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దవాఖానలో చెత్త తీయడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. చెత్తను రెండు రోజులకు ఒకసారైనా ఎత్తివేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్‌కు జనరేటర్ అవసరముందని వైద్యులు కోరారని, దానికి సంబంధించిన అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. డిప్యూటేషన్‌పై నర్సులు, డాక్టర్లను మెడికల్ కాలేజీకి వేశారని, తక్షణమే రద్దు చేయాలని ఆదేశించామన్నారు. దవాఖాన వంద పడకల స్థాయికి రావడానికి తానే కారణమని వెల్లడించారు. క్రోమా సెంటర్ రావడానికి కృషి చేస్తానన్నారు. 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. దవాఖానలో బ్లడ్ బ్యాంకు కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. త్వరలోనే అదికూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట దవాఖాన సూపరింటెండెంట్ పావని, వైద్యులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



వెల్దుర్తి: సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే

### పేదలకు ఆర్థిక భరోసానిస్తున్న సీఎంఆర్ఎఫ్

వెల్దుర్తి, జూన్ 23: వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని మానేపల్లి, రామాయిపల్లికి చెందిన నూనె గణేశ్‌కు రూ. 19,500 చెక్కును సోమవారం నర్సాపూర్‌లోని తన కార్యాలయంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తున్నదన్నారు. ఎంతో మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం పొందుతున్నారన్నారు.

# అధికారులు జవాబుదారులుగా పనిచేయాలి: కలెక్టర్



మెదక్ ప్రజావాణిలో అర్జీలు అందజేస్తున్న లబ్ధిదారులు



రామాయంపేట: వినతి పత్రం అందజేస్తున్న అర్జిదారులు

మెదక్, జూన్ 23 (నమస్తే తెలంగాణ) : అధికారులు జవాబుదారులుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ నగేశ్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తు వచ్చాయని, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులను కూలంకషంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి 50, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 20, పింఛన్లు 03, ఎంప్లాయిమెంట్ 05, ఇతర సమస్యలు 41 మొత్తం 119 దరఖాస్తులు స్వీకరించారు.

### ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్లు ఆపాలి

రామాయంపేట, జూన్23: బీడీ కార్మికులకు కేటాయించిన ప్లాట్లను కొంతమంది అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని, వాటిని ఆపాలని లబ్ధిదారులు, యాదవ సంఘం నాయకులు తహసీల్దార్‌ను కోరారు. సోమవారం ప్రజావాణిలో తహసీల్ కార్యాలయానికి బీడీ కార్మికులు వెళ్లి వినతి పత్రం అందజేశారు. కొన్నేండ్లుగా బీడీలు చేసే వారికి ప్లాట్లను ఇచ్చారని, వాటిని కావాలనే ఓ వ్యక్తి రిజిస్ట్రేషన్లు చేసుకున్నాడన్నారు. తక్షణమే వాటిని సర్వే చేసి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు యాదవ్, తాడెం మల్లయ్య, గొల్ల రమేశ్, స్వామిలు ఉన్నారు.

# ఘనంగా ఒలింపిక్ 2కే రన్



చేగుంటలో నిర్వహించిన క్రీడా రన్‌లో పాల్గొన్న ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి



మెదక్ మున్సిపాలిటీ: ఒలింపిక్ 2కె రన్‌లో పాల్గొన్న డీఎస్‌వో దామోదర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు

మెదక్, మున్సిపాలిటీ, జూన్ 23: అంతర్జాతీయ ఒలింపిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఒలింపిక్ 2కె నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చౌరస్తాలో జిల్లా యువజన క్రీడాలధికారి దామోదర్‌రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ రన్ పోస్టాఫీస్ చౌరస్తా వరకు కొనసాగింది. నేతలు మధుసూదన్, శ్రీనివాస్‌రావు, దేవేందర్‌రెడ్డి, నాగరాజు, మాధవరెడ్డి, మహిపాల్, వినోద్, విద్యార్థినులు పాల్గొన్నారు.

### క్రీడలతో ఆరోగ్యం

చేగుంట, జూన్23: క్రీడలతో ఆరోగ్యం కలుగుతుందని చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. చేగుంటలోని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేశ్ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఒలంపిక్ రన్ జ్యోతి ప్రజ్వల చేసి, ప్రారంభించారు. ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు ఒలంపిక్ క్రీడలలో పాల్గొనే వారికి స్నేహపూర్వంగా కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి, పలు పాఠశాలకు చెందిన పీఈటీలు, పీడీలు,ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

## 45 కోట్లతో రైల్వే బ్రిడ్జి మంజూరు: మెదక్ ఎంపీ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

చేగుంట, జూన్23: మెదక్ చేగుంట రహదారిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రూ.45 కోట్లతో రైల్వే బ్రిడ్జి మంజూరైనట్లు ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. సోమవారం చేగుంటలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఆయన మాట్లాడుతూ మెదక్ రోడ్డులో రైళ్లు వచ్చి, పోయేటప్పుడు నిత్యం వాహనదారులకు ఇబ్బందులవుతున్నాయన్నారు. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్వినివైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి రూ.45 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. రెండు వారాల్లో పనులు ప్రారంభించి, 18 నెలల్లో బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. బీజేపీ దుబ్బాక కోకన్వీనర్ చిలుక మర్రి గోవింద్ తండ్రి రంగాచారి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దొంతిరెడ్డి ఎల్లారెడ్డి, భూపాల్, కుమ్మరి నర్సింహులు, గణేశ్, రవికుమార్, నాగభూషణం, రతన్‌లాల్, వెంకటి ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం



నిజాంపేట: మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్‌సింగ్, వ్యవసాయ అధికారులు

-జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్‌సింగ్

నిజాంపేట, జూన్23: ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందచవచ్చని జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్‌సింగ్ తెలిపారు. సోమవారం నిజాంపేటలోని రైతు గర్గుల రవితేజకు సంబంధించిన ఆరెకరాల భూమిలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ప్రతాప్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నేలలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నామని, 2024–25లో 152 మంది రైతులకు సంబంధించిన 533 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశామన్నారు. వరి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌ను రైతులు సాగు చేస్తే రెట్టింపు ఆదాయం పొందవచ్చన్నారు. చల్మెడలో లివ్‌ఫామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిబ్బంది నర్సరీని ఏర్పాటు చేశారని అక్కడ మొక్కలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రామాయంపేట వ్యవసాయ ఉపసంచాలకుడు రాజ్‌నారాయణ, హెచ్‌వో రచన, మండల ఏవో సోమలింగారెడ్డి, లివ్‌ఫామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ కృష్ణరావు, డిప్యూటీ మేనేజర్ అశోక్, ప్రశాంత్, ఎఫ్‌వో మధు, ఏఈవోలు తదితరులు ఉన్నారు.

## కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి



కొల్చారం, జూన్ 23: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కొల్చారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామానికి చెందిన కన్నె బోయిన గంగారాం (33) తన టీవీఎస్ ఎక్సెల్‌పై ఏడుపాయల మీదుగా మెదక్ వెళ్తున్నాడు. కిష్టాపూర్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న కారు అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో వాహనం తో సహా రోడ్డు కింద పొలాల్లో పడి గంగారాం అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు మృతదేహాన్ని మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైస్‌మిల్లు కార్యాలయంలో చోరీ

శివ్వంపేట, జూన్ 23: రైస్‌మిల్లులోని కార్యాలయంలో చోరీ ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శివ్వంపేటలోని ఓం శ్రీసాయిశ్రీవెంకటరమణ రైస్‌మిల్లులో ఈనెల 22న గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి రైస్‌మిల్లులోని కార్యాలయంలోకి చొరబడి తాళాలు పగలగొట్టి అందులోని రూ.90 వేల నగదును చోరీ చేశారు. పై భవనంలో ఉన్న నరేందర్‌గౌడ్ ఉదయం లేచే వరకు తాళాలు తెరిచి చూసే సరికి వస్తువులన్నీ పడి ఉన్నాయి. వెంటనే రైస్‌మిల్లు యజమానులకు ఫోన్ చేశాడు. వారు పోలీసులకు విషయం తెలిపారు. వర్ద రంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఫ్లెమింగ్ పరిశ్రమ సహకారంతో కంప్యూటర్‌ల్యాబ్



శివ్వంపేట, జూన్ 23: మండలంలోని నవాబ్‌పేట ప్రాథమిక ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్‌ను గ్రామ శివారులోని ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ పరిశ్రమ సహకారంతో ఎంఈవో బుచ్యానాయక్‌తో కలిసి పరిశ్రమ ప్రతినిధులు ప్రారంభించారు. 120 మంది విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్ కిట్స్, నోట్ బుక్స్, అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు రాంకుమార్, రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయలక్ష్మి,పాఠశాల హెచ్‌ఎం బాబా, సుందరి, అనీల్‌కుమార్‌రెడ్డి, నర్సాగౌడ్, రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎరువులు అందుబాటులో ఉంచాలి




వెల్దుర్తి ప్రాథమిక సహకార సంఘం సిబ్బందితో మాట్లాడుతున్న ఏవో ఝాన్సీ

వెల్దుర్తి, జూన్ 23: సాగు కోసం రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని ఏవో ఝాన్సీ సూచించారు. సోమవారం వెల్దుర్తి సొసైటీలో సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, సీఈవో అశోక్, సిబ్బందితో విత్తనాలు, ఎరువుల విక్రయాలపై సమావేశం నిర్వహించారు. పంటల సాగుకు అనుకూలంగా ముందస్తు అంచనాలతో అవసరమైన మేర విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు.

## ఇండ్ల ప్రారంభంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదం

శివ్వంపేట, జూన్ 23: మండలంలోని గోమారంలో ఇందిరమ్మ ఇండ్ల పనుల ప్రారంభంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య సోమవారం వాగ్వాదం జరిగింది. గోమారంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసేందుకు కాంగ్రెస్ నాయకులు రావడంతో తమ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి లేకుండా ఎలా భూమిపూజ చేస్తారని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేకు ప్రొటోకాల్ ఉండగా కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేయడమేంటని ప్రశ్నించారు. అనంతరం బొజ్యతండాలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజకు వెళితే అక్కడ రమేశ్ కాంగ్రెస్ నాయకుల కార్లకు తన బైక్‌ను అడ్డుపెట్టి తనకు ఇందిరమ్మ ఇంటిని కేటాయించాలని నిరసన తెలిపారు.

## గ్రామ అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మంత్రి



బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులను సన్మానిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

కొడిపల్లి,జూన్23: మండలంలోని దేవులపల్లిలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సోమవారం సన్మానించారు. నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో గ్రామ అధ్యక్షుడు ఎండీ యాదుల్, ఉపాధ్యక్షుడు ఎం.సంజీవును ఘనంగా సన్మానించారు. పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం పనిచేస్తామని నూతన అధ్యక్షుడు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బ్యాండ్ ట్రైనింగ్‌లో జిల్లాకు రెండో స్థానం



సిబ్బందిని అభినందిస్తున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

మెదక్ అర్బన్, జూన్23: ఫిబ్రవరి 5న ప్రారంభమై జూన్ 20న జరిగిన అవుట్ పరేడ్‌లో భాగంగా మెదక్ జిల్లాకు రెండో స్థానం పొందిందని, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలో మంచి శిక్షణ పొంది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండో స్థానం పొందినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన సిబ్బందికి ఎస్పీ రివార్డు ప్రకటించారు.

## వసతులు లేని ప్రైవేటు కళాశాలలపై చర్యలు



కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు విద్యాధికారిని మాధవి

- ఇంటర్ బోర్డు జిల్లా విద్యాధికారిని మాధవి

రామాయంపేట, జూన్ 23: ఇంటర్ విద్యార్థులకు ప్రైవేటు కళాశాలల్లో అన్ని వసతులు కల్పించాలని, లేకుంటే వారి అనుమతులు రద్దు చేస్తామని ఇంటర్ బోర్డు జిల్లా విద్యాధికారిని మాధవి తెలిపారు. సోమవారం రామాయంపేటకు విచ్చేసిన అధికారిని స్థానిక ప్రైవేటు కళాశాలలను సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా కేజీబీవీకి వెళ్లి వంట గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కేజీబీవీలో బైసీపీ కోర్సు ప్రవేశపెట్టామన్నారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ అనురాధ, లెక్చరర్లు ఉన్నారు.

## కాళ్ల పారాణి ఆరక ముందే కాటికి..

- పెళ్లైన నెలన్నరకే చికిత్స పొందుతూ నవ వధువు మృతి
- శోకసంద్రంలో కుటుంబాలు



శ్రావణి (ఫైల్)


రామాయంపేట, జూన్ 24: కాళ్లపారిణి ఆరక ముందే నవవధువు అనారోగ్యంతో మృతి చెందిన ఘటన రామాయంపేట పరిధిలోని గొల్పర్తి గ్రామంలో జరిగింది. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. రామాయంపేట మున్సిపాలిటీలోని గొల్పర్తి గ్రామానికి చెందిన యెర్రం సాగర్‌కు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అనాజిపురం గ్రామానికి చెందిన శ్రావణి (20)కి నెలన్నర క్రితం వివాహం జరిగింది. 45 రోజులుగా నవ దంపతులు అన్యోన్యంగా ఉన్నారు. మూడు రోజుల క్రితం శ్రావణిని తల్లిదండ్రులు స్వగ్రామానికి తీసుకెళ్లారు. మరుసటి రోజునే శ్రావణికి తీవ్ర జ్వరం రావడంతో ప్లేట్‌లెట్లు తగ్గాయి. దీంతో స్థానికంగా ఉన్న వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. తగ్గకపోవడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ దవాఖానకు తరలించారు. రెండు రోజులుగా దవాఖానలో చికిత్సలు పొందుతున్నది. పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి తల్లిదండ్రులు శ్రావణి మృత దేహాన్ని అనాజిపురానికి తీసుకెళ్లారు. దీంతో గొల్పర్తి, అనాజిపురం గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం



వెల్దుర్తి, జూన్23: మత్తు పదార్థాలు తీసుకోవడంతో జీవితాలు నాశనమవుతాయని ఎస్సై రాజు అన్నారు. డ్రగ్స్ నిర్మూలన, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, వాటిని తీసుకోవడంతో కలిగే అనర్థాలపై సోమవారం అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతారని, దీంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు.

## మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేమె యాదగిరి



రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న దేమె యాదగిరి

రామాయంపేట, జూన్ 23: మున్నూరు కాపు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడిగా రామాయంపేటకు చెందిన దేమె యాదగిరిని ఎంపిక చేసి, నియామక పత్రం అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర సంఘ సమావేశం నిర్వహించి నూతన కమిటీని నియమించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండోసారి దేమె యాదగిరిని ఎంపిక చేసి రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య నియామక పత్రం అందజేశారు.

## అక్రమాలకు పాల్పడుతున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



మెదక్ మున్సిపాలిటీ, జూన్ 23: మెదక్‌లో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాయకులు సోమవారం డీఈవో రాధాకిషన్‌కు ఫిర్యాదు చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్ పటేల్ మాట్లాడుతూ యాజమాన్యాలు ప్రైవేట్ పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చేశాయన్నారు. యూనిఫాంలు, బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పేరిట అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.